



సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 26 మే 2025 పేజీలు 8

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : అభివృాఎద్ధి, సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృాఎషి చేస్తున్నామని, దశలవారీగా ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 125 గాజుల రామారం డివిజన్ వీనస్ రాక్స్ హైట్స్ నందు దాదాపు 36.80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో మౌలిక వసతులను కల్పించామన్నారు. రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలను ప్రణాళిక బద్ధంగా, ప్రాధాన్యత క్రమంలో అభివృాఎద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చెట్ల వెంకటేష్, తెలంగాణ సాయి, చిన్నా చౌదరి, సమ్మయ్య యాదవ్, బాబీ చౌదరి, దూలప్ప, శివా నాయక్, జునైద్, ఆసిఫ్, ప్రసాద్, వీనస్ రాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీసీ. వేమా రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్ రెడ్డి, సలహాదారులు శివరాం ప్రసాద్, శంకర్ రెడ్డి, మధు, సంయుక్త కార్యదర్శి బాల నాగ దుర్గా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎర్రకోటపై ఎర్రజెండా ఎగర వేసే లక్ష్యంగా

# వామపక్షాలు ఏకం కావాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు





కాప్రా, మేజర్ న్యూస్: ఎర్రకోటపై ఎర్రజెండా ఎగర వేసే లక్ష్యంగా, స్వల్ప విభేదాలతో వేరువేరుగా కొనసాగుతున్న వామపక్ష పార్టీలన్నీ ఏకమై ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం ఈసీఐఎల్ లోని బంజారా ఫంక్షన్ లో సిపిఐ సహాయ కార్యదర్శి జి.దామోదర్ రెడ్డి అధ్యక్షతన మేడ్చల్ జిల్లా నాలుగవ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమంలో కోననేని సాంబశివరావు మాట్లాడుతూ.. శ్రామిక, కార్మిక, కర్షక వర్గ నిరుపేదల పక్షాన ఫలితాలు సాధించే వరకు పోరాడుతూ గత వందేళ్ళుగా ప్రజల మదిలో నిలిచి పోయింది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. తమకు తామే హిందువుల ప్రతినిధిగా పేర్కొంటూ వివిధ వర్గాలు, మతాలు ప్రాంతాల పేరిట మనుషుల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టడం ద్వారా ఓట్లు దండుకొని నీచ రాజకీయాలతో 10 ఏళ్ల పడి కేంద్రంలో అధికారం వెలగబెడుతున్న బిజెపి ప్రభుత్వం మిగతా 2లో

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

## ఎమెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లిలోని 15వ వార్డు ప్రణీత్ ఫ్లోరా కాలనీ సభ్యుల ఆహ్వాన మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు కాలనీలో సందర్శించారు. ఇటీవల వారి కాలనీలో మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేయించిన సందర్భంగా కాలనీ వాసుల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తంచేశారు. మిగతా 2లో

# కాప్రాలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

- అక్రమంగా సాయి గంగా కళ్యాణమండప నిర్మాణం ?
- తెరవెనుక మున్సిపల్ 'చేతి'వాటం ?
- యధేచ్ఛగా అదనపు అంతస్తు....
- మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి...
- అంతా గంగా పాలేనా....?




కాప్రా మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ పరిధిలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాల పర్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలతో నిబంధనలను బేఖాతరు చేస్తూ పలు నిర్మాణ పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా కాప్రా సర్కిల్లోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ఉన్న సాయి గంగా కళ్యాణమండపంలో అదనపు అంతస్తు నిర్మాణం మున్సిపల్ అధికారుల అక్రమాలకు అద్దం పడుతోంది. మున్సిపల్ అనుమతులు లేకుండానే సాయి గంగా కళ్యాణమండపంలో అదనపు అంతస్తు నిర్మాణం చేపట్టినట్లు ఆరొపనలున్నాయి. దీని వెనుక మున్సిపల్ సిబ్బందితో చేతులు కలిపి అక్రమంగా నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ వ్యవహారంలో మున్సిపల్ చైన్ మెన్ గంగాధరే కీలక పాత్ర పోషించారని, దీనికి తోడు స్థానిక ప్రజాప్రతినిధి అనుచరుడు అండగా ఉండి నిర్మాణానికి సహకరించారని విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ పరిధిలోని పలు అక్రమ నిర్మాణాల వ్యవహారంలో మున్సిపల్ చైన్ మెన్ గంగాధర్ అన్ని తానై చక్రం తిప్పుతున్నానే విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతూ, నిబంధనలకు విరుద్ధంగా జరిగే నిర్మాణాలకు ఆయన అండదండలు అందిస్తున్నారని తీవ్ర ఆరోపణలున్నాయి. సాయి గంగా కళ్యాణమండపం అదనపు అంతస్తు నిర్మాణంలో కూడా గంగాధర్ పాత్ర కీలకమని తెలుస్తోంది. ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, మున్సిపల్ నిబంధనలను మిగతా 2లో

# కాప్రాలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

**మొదటి పేజీ తరువాయి :**
ఉల్లంఘిస్తున్నారని, దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రజాప్రతినిధుల అనుచరుల పాత్ర:** అక్రమ నిర్మాణాలకు స్థానిక ప్రజాప్రతినిధుల అనుచరుల అండదండలు కూడా తోడవుతున్నాయని సమాచారం. సాయి గంగా కళ్యాణమండపం విషయంలో కూడా ఒక స్థానిక ప్రజాప్రతినిధి అనుచరుడు నిర్మాణానికి సహకరించినట్లు ఆరోపణలున్నాయి. ప్రజాప్రతినిధులు తమ అధికారాన్ని ఉపయోగించి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం వల్ల నగరంలో నిబంధనల ఉల్లంఘన పెరిగిపోతుందని, దీనివల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తుతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అక్రమ నిర్మాణాల వల్ల మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వల్ల మున్సిపల్ కు చెల్లించాల్సిన ఫీజులు, పన్నులు వసూలు కావడం లేదు.

**మున్సిపల్ అధికారుల మౌనమేమిటీ...?** అక్రమ నిర్మాణంపై మున్సిపల్ అధికారులు మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిబంధనలను ఉల్లంఘించి జరుగుతున్న ఈ నిర్మాణంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్న తలెత్తుతోంది. అధికారుల నిర్లక్ష్యమా లేక వారి ప్రమేయమే ఈ అక్రమ నిర్మాణానికి కారణమా అనే అంశంపై ఉన్నతాధికారులు విచారణ చేపడితే మరిన్ని ఆసక్తికర విషయాల బయటపడే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ పరిధిలో కొందరు రాజకీయ నాయకులు పద్మశాలిటౌన్ షిప్, రెడ్డికాలనీ, హెచ్బీకాలనీ, కాప్రా, చర్లపల్లి పరిధిలోని పలు కాలనీల్లో తమ పార్టీల ముసుగులో అక్రమ నిర్మాణాలకు పాల్పడుతు న్నారనీ, దీనిపై సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపకపోతే, భవిష్యత్తులో మరిన్ని అక్రమ నిర్మాణాలు వెలిసే ప్రమాదం ఉందని పలువురు కోరుతన్నారు.

మున్సిపల్ శాఖ తన నిజాయితీని నిరూపించుకోవడానికి ఈ అంశంపై తక్షణమే దృష్టి సారించి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# ఎర్రకోటపై ఎర్రజెండా ఎగర వేసే లక్ష్యంగా వామపక్షాలు ఏకం కావాలి

**మొదటి పేజీ తరువాయి :**
కార్పొరేట్ శక్తులకు దాసోహమై కార్మిక కర్షక శ్రామిక వర్గాలను అణచివేసే దిశగా పాలిస్తూ అత్యంత ప్రమాదకరంగా తయారైంది అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఒక్కొక్కటిగా ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలన్నిటిని అంబానీ, ఆదాని లాంటి సంపన్న వర్గాలకు ప్రైవేటీకరణ పేరిట అప్పజెప్పి వారు ఇచ్చే డబ్బులతో ఎన్నికలలో ఓట్లు దండుకుంటున్న బిజెపిని అంతం చేయాల్సిందే అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిని వారిపై తప్పుడు కేసులు ద్వారా వరవరరావు దివంగత ప్రొఫెసర్ సాయిబాబా లాంటి వాళ్లను జైల్లో మగ్గిలచేయటము చివరికి ప్రాణాలు తీసే పరిస్థితులు తేవటములాంటి విధానాలతో బిజెపి ప్రభుత్వం అణిచివేస్తోందన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... చట్టసభల్లో బలహీనంగా ఉన్నప్పటికీ అన్ని వర్గాలకు సమీకృాఎతం చేస్తూ ముందుకు వెళ్లే సత్తా సిపిఐ కి మాత్రమే ఉందన్నారు గత పదేళ్ల కాలంగా బిజెపి పాలనలో ఆ ప్రజాస్వామిక పాలన కార్మిక శ్రామిక కర్షక వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. అనంతరం బిఎస్ బోస్ ఎండి యూసుఫ్ లు మాట్లాడారు. మహాసభకు ముందుగా ఈసీఐఎల్ చౌరస్తా నుండి సిపిఎస్ శ్రేణులు కార్యస్థలి వరకు ఎర్ర జెండా లు చేత పట్టుకుని పార్టీ నినాదాలతో ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు జోహార్లు అర్పించారు

# బంగారు తాతా రావుకు లెజెండరీ డాక్టర్ కొండపి నాగేశ్వరరావు పురస్కారం ప్రదానం

ముషీరాబాద్ మేజర్ మ్యూస్ :భాగ్ లింగంపల్లి సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వనాథుల వుష్పగిరి రచించిన గండ దీపం వుస్తకావిష్కరణ ; విశ్వకర్మ లెజెండరీ , ప్రతిభ వురస్కారాల సందర్భంగా విశ్వకర్మ ముద్దుబిడ్డ వేసో్స స్వచ్ఛంద సంస్థ స్థాపకులు బంగారు తాతా రావుకు లెజెండ్ డాక్టర్ కొండపి నాగేశ్వరరావు వురస్కారం ముఖ్య అతిథి కమ్మరిపల్లె మల్లికార్జున కిరణ్ కుమార్,( హైదరాబాద్ ఆర్థిక నేరాల సహాయ కమిషనర్ ) అందచేశారు . డాక్టర్ కె యన్ ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ చైర్మన్ కొండపి వేంకట గణేష్ బాబు మాట్లాడుతూ నాన్న పేర ఈ లెజెండరీ అవార్డ్ గత ఏడాది నుండి (బొజ్జ లక్ష్మణా సేన 2024)పారదర్శనంగా , నిస్వార్థ సేవకు బహుకరించడం జరుగుతున్నది క్లుప్తంగా డాక్టర్ కె యన్ ఆర్ గారు వృాఎత్తి విశ్రాంత ఇంజనీర్ బిహెచ్ పి వి విశాఖపట్నం ఆ సంస్థ ప్రథమ ఆక్సిజన్ ప్లాంట్స్ (1975) నిర్మాణంతో ప్రముఖ పాత్ర పోషించి, నాలుగు దశాబ్దాల పాటు ఉచిత హోమియో వైద్యులుగా అనేక మందికి ప్రాణాలు కాపాడిన వారు, వారి ఆరోగ్యం కాపాడిన వారు. హోమియో వైద్య విధానాన్ని మిహిరా మాస పత్రిక లో 2 దశాబ్దాలు వ్రాసి యున్నారు.శ్రీ వీర బ్రహ్మేంద్ర దేశీయ విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ స్థాపించి ఎన్నో అభివృాఎద్ధి పనులు చేపట్టిన విశ్వబ్రాహ్మణ ఆణిముత్యం . తాతా రావు



గారు అదే విధంగా నిస్వార్థంగా సేవ చేయడం చాలా పారదర్శకంగా వేసో్స సంస్థను నడపడం చాల గొప్ప విషయం. ఈ సందర్భంగా విశ్వనాథుల వుష్పగిరి కి కృాఎతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తూ అతిథులు, విచ్చేసిన ప్రముఖులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు .చెప్పారు కే. గణేష్.

# గండ దీపం ఆవిష్కరణ

## కవి విశ్వనాథుల వుష్పగిరి కవితా సంపుటి



హైదరాబాద్, మేజర్ న్యూస్: విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ 9వ వార్షికోత్సవ వేడుకలు బాగ్ లింగంపల్లి వుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం మెయిన్ ఆడిటోరియంలో ఆదివారం ఉదయం ఘనంగా జరిగాయి. సెంటర్ సంస్థాపకులు కవి విశ్వనాధుల వుష్పగిరి కవిత సంపుటం 'గండ దీపం' ఈ సందర్భంగా అతిధుల చేతుల మీదుగా ఆవిష్కృాఎతమైనది. సాంస్కృాఎతిక కార్యక్రమాలు అతిధుల ఉపన్యాసాల అనంతరం, విశ్వకర్మ లెజెండ్ అవార్డుల ప్రదానం జరిగింది. ప్రముఖ సామాజిక సేవా సంస్థ వెసో్స ట్రస్ట్ సంస్థాపక అధ్యక్షులు బంగారు తాతారావును ముఖ్య అతిథి, ఆర్థిక నేరాల సహాయ పోలీస్ కమిషనర్ సిసిఎస్ హైదరాబాద్ కమ్మరిపల్లె మల్లికార్జున కిరణ్ కుమార్, డాక్టర్ కేఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సంస్థాపక అధ్యక్షులు కొండపి ఎస్ వి గణేష్ బాబు ఇతర ప్రభృాఎతుల చేతుల మీదుగా విశ్వకర్మ లెజెండరీ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా వెసో్స ట్రస్ట్ సెక్రటరీ డాక్టర్ బంగారు శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో పేద పంచ వృాఎత్తుల వారికి విద్య, వైద్యం, వివాహం, మహిళా సాధికారత, ప్రకృాఎతి విపత్తులలో సహాయ కార్యక్రమాలు వంటి సామాజిక సేవలు విశేషముగా అందజేస్తున్న వెసో్స ట్రస్ట్ సేవలను గుర్తించి, ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావును విశ్వకర్మ లెజెండ్ అవార్డుతో సత్కరించినందుకు తమ ట్రస్ట్ తరఫున ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ అధ్యక్షులు ఆకారపు శ్రీనివాస్ విశ్వకర్మ, సెక్రటరీ సొల్లేటి ప్రభాకరాచారి వెసో్స ట్రస్ట్ సలహాదారులు వింజరపు గోవిందరావు, విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు వెదురుపర్తి శ్రీమంగేష్, తదితర ప్రభృాఎతులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి :**
ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భరత్ కుమార్, కాలనీ ప్రెసిడెంట్ నాగమణి, వైస్ ప్రెసిడెంట్ హరీష్, సభ్యులు పెద్దినేని, నాగరాజు, ఫ్లోరా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వింధ్య గోల్డ్ సిల్వర్ బార్ ఛాలెంజ్‌లో సందడి చేసిన ఈషా రెబ్బ

### శరత్ సిటీ మాల్‌లో కొనసాగుతున్న ఈవెంట్




హైదరాబాద్, మేజర్ న్యూస్: నగరంలోని ప్రముఖ షాపింగ్ హబ్ శరత్ సిటీ మాల్ లో వింధ్య గోల్డ్ సిల్వర్ బార్ ఛాలెంజ్ ఈవెంట్ కు టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ ఈషా రెబ్బ హాజరై సందడి చేశారు. మే 23న ప్రారంభమైన ఈ ఈవెంట్ 25వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఈషా రెబ్బ మాట్లాడుతూ, బంగారం లాంటి వేడుక ఇది. ఈవెంట్ చాలా గ్రాండ్ గా కలర్ ఫుల్ గా ఉంది. ఈ తరహా వినూత్న ప్రోగ్రామ్స్ ప్రతి ఒక్కరికి మరిచిపోలేని అనుభూతినిస్తాయి. వింధ్య గోల్డ్ వంటి నమ్మకమైన బ్రాండ్ నిర్వహిస్తుండటంతో మరింత విశ్వసనీయంగా అనిపిస్తోంది. వింధ్య గోల్డ్ పర్చేజ్ ప్లాన్ భవిష్యత్ కు బంగారు భరోసా లాంటిది అని అని అన్నారు. గోల్డ్ సిల్వర్ బార్ ఛాలెంజ్లో సందర్శకులతో పాటు ఈషా రెబ్బ సందడి చేసి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గోల్డ్ సిల్వర్ బార్ ఛాలెంజ్లో సందర్శకులు ఉత్సాహంగా పాల్గొంటూ తమ అదృాఎష్టాన్ని పరీక్షించుకున్నారు. ఛాలెంజ్లో విజేతలకు బంగారు, వెండి నాణేలు బహుమతులుగా అందజేయడం ఈవెంట్కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆభరణాల్ని అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న వింధ్య గోల్డ్, ఈ కార్యక్రమం ద్వారా తమ బ్రాండ్ విశ్వసనీయతను మరింత బలోపేతం చేసింది. భారీ సంఖ్యలో సందర్శకులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, నిర్వాహకులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృాఎతజ్ఞతలు తెలిపారు.

# లైన్‌మెన్‌కి ఆర్థిక సాయం...

మణికొండ మేజర్ న్యూస్ : మణికొండ మున్సిపల్‌లోని జలమండలిలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ వెన్నునొప్పితో భాదపడుతుండడంతో నాయకులు ఎస్.రామసుబ్బారెడ్డి, బోమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, ఎ. శ్రీపతిరెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటి డైరెక్టర్ వి. బాలిరెడ్డి తో కలిసి కొందరు దాతలు 25 వేల ఆర్థిక సహయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు ఉన్న దాంట్లో కొంత లేని వారికి ఇచ్చి వారిని ప్రోత్సహించే సేవా కార్యక్రమాలు చేపడితే అవి మనకు ఎంతో సంతృప్తికి ఇస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు మానవ సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. అనుదినం ప్రజలకు తాగునీరు ఇచ్చేందుకు కష్టపడే విజయ్‌కుమార్‌కి సాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె. శరత్‌రెడ్డి, పి. సైదిరెడ్డి, జి.శ్యాంరెడ్డి, ఏ.సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు ఎంతో అవసరం

కందుకూరు, మేజర్ న్యూస్ : నేరాల నియంత్ర ణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తాయని సీఐ కే. సీతారాం అన్నారు. బుధవారం మండలంలోని నేదునూరు గేట్, మాన్యగూడలో మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి అందించిన 45 వేల రూపాయలతో సీసీ కె మెరాలు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ... వీటి వల్ల నేరాల నియంత్రనతో పాటూ ఏదైనా సంఘటనలు జరిగిన ప్పుడు వ్యక్తులను గుర్తించడం సులభం అవుతుందన్నారు. మండలంలో అన్నీ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశా మన్నారు. కార్యక్రమంలో ఎస్సై సైదులు, మండల కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగాళ్ల పుష్ప దర్శన్, సొసైటీ డైరెక్టర్ సాద పాండు రంగా రెడ్డి, గ్రామ అధ్యక్షుడు బొర్రా సురేష్,ఇందిరమ్మ డైరెక్టర్ వరికుప్పల మంజుల బాబు, గంగుల సంజీవ రెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు ఎగిరిశెట్టి నర్సింహా,మైనారిటీ నాయకులు అజారోద్దీన్, ఫైజోద్దీన్,సీనియర్ నాయకులు వరికుప్పల రవి, బొజ్జ రాఘవేందర్ రెడ్డి, కుమార్ గౌడ్,బిక్షపతి జమేధర్ మల్లేష్ కానిస్టేబుల్ శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



కొంపల్లి, మేజర్ న్యూస్ః మద్యం మత్తులో ఓ వ్యక్తి ఇంట్లోని ఫ్యాన్కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మారెల్లి ప్రభాకర్(38) గత పదేళ్లుగా లేబర్ పనులు చేసుకుంటూ గుండ్ల పోచంపల్లిలోని లక్ష్మీనగర్లో భార్య ముగ్గురు ఆడపిల్లలతో కలిసి నివాసముంటున్నాడని, మృా ఎతుడు ప్రభాకర్ తాగుడుకు బానిసై తరుచూ భార్యతో గొడవ పడుతుండేవాడని, ఈ నెల 23న భార్యను కొట్టడంతో ప్రభాకర్ భార్యను తమ ఇంటికి తీసుకెళ్లేందుకు ఆదివారం అతని బావమరుదులు వచ్చారని, వారు వచ్చేసరికి అప్పటికే మద్యం మత్తులో ఉన్న ప్రభాకర్ మనస్తాపం చెంది జీవితంపై విరక్తి కలిగి సుమారు పదకొండు గంటల సమయంలో ఇంట్లో ఫ్యాన్కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృాఎతుడి స్వగ్రామం మెదక్ జిల్లా హవేలి ఘన్పూర్ మండలం బూరుగుపల్లి గ్రామం. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఎల్. వి ప్రసాద్ ల్యాబ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే సినిమా ప్రసారం

- ప్రముఖులతో కలిసి సినిమాను వీక్షించిన విశ్వకర్మ నాయకులు కౌలె జగన్నాథం
- అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు
- జ్యోతిరావు పూలే సినిమా వీక్షణ సందర్భంగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃనగరంలోని జూబ్లిహిల్స్ ఎల్.వి ప్రసాద్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం మహాత్మా జ్యోతి రావు పూలే సినిమా ప్రసారం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం పాల్గొని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతి బా పూలే అని, అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన పూలే ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.దిగువ కులాల హక్కుల సాధన కోసం ఇంతటి అద్భుతమైన సినిమాని అందించిన వారికి ధన్యవాదాలు తెలుపుతు ఈ సినిమా హిందీలోనే ప్రసారం అవుతుంది కనుక తెలుగులో కూడా డబ్బింగ్ చేయాలని, రెండు రాష్ట్రాలలో ఉన్న మన తెలుగు ప్రజలందరూ ఈ సినిమాని వీక్షించాలని ఈ సందర్భంగా జగన్నాదం కోరారు.

# రియల్ ఎస్టేట్ డెవలపర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గ్రహీత వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష నాయుడును అభినందించిన సంజయ్‌కుమార్

- రియల్ ఎస్టేట్ డెవలపర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ గ్రహీత రమేష నాయుడు శ్రమ జీవి
- నమ్మకంతో కూడిన సేవలకు వరుణ్ డెవలర్స్ చిరునామా
- రమేష్ నాయుడు అభినందన సభలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్ కుమార్




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవరుణ్ డెవలపర్స్ సియండి డా. రమేష్‌నాయుడు రియల్ ఎస్టేట్ డెవలపర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ లండన్ బుక్ ఆప్ వరల్డ్ రికార్డ్ సంస్థ ఇటీవలే అందజేశారు. ఈ సందర్భంగా వరుణ్ డెవలపర్స్ సిబ్బంది కార్యాలయంలో అభినందన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కె. సంజయ్‌కుమార్ పాల్గొని రియల్ ఎస్టేట్ డెవలపర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గ్రహీత వరుణ్ డెవలపర్ సియండి రమేష్ నాయుడును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో సుదీర్ఘ అనుభవంతో అనేక వెంచర్లను పూర్తి చేసుకొని కస్టమర్ల నమ్మకాన్ని చూరగొనడం వల్లనే లండన్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్ లో రియల్ ఎస్టేట్ డెవలపర్ ఆఫ్ ది ఇయర్ (2025) అవార్డు సాధించగలిగారన్నారు. రమేష్ నాయుడు మాట్లాడుతూ ఇటీవలే వాషింగ్టన్ యూనివర్శిటీ ఆఫ్ యు ఎస్.ఎ వారి చేతుల మీదుగా డాక్టరేట్ ప్రధానం జరిగిందన్నారు. ఇపుడు లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ డెవలపర్ ఆఫ్ ది ఇయర్ (2025) అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, మార్కెటింగ్ డైరెక్టర్స్ సంపూర్ణ సహకారంతో రియల్ ఎస్టేట్ రంగంలో రాణించగలిగానని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా తనకు సహకరిస్తున్న మార్కెటింగ్ సిబ్బందికి, వరుణ్ డెవలపర్స్ కస్టమర్లకు ఈ సందర్భంగా రమేష్‌నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు మిత్రులు, మార్కెటింగ్ డైరెక్టర్స్ రమేష్ నాయుడును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కురుమ, సిహెచ్. శ్రీనివాస్, మార్కెటింగ్ డైరెక్టర్స్ సంధ్య, బాలరాజు, వెంకటేష్, బాలకృష్ణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT UPPAL
AT:L.B.NAGAR
O.S NO. 467 OF 2025

Between:
Akkapatruni Srinivas rao and others.
... Plaintiffs
And
The Tahsildar, Uppal Revenue Mandal, Medchal Malkajgiri District and others
...Defendants

To:
2. All Concerned

NOTICE

Please take notice that the plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs as the legal heirs of late Akkapatruni Prameela in respect of half share in the suit schedule property before the Hon'ble I Addl Junior Civil Judge, Medchal - Malkajgiri District Uppal At L.B Nagar. The matter is posted to 10-06-2025 at 10.30 A.M. for your appearance either in person or through counsel, failing which the matter will be decided as per law.

SCHEDULE PROPERTY

All that part and parcel of Deluxe Flat No.A-305, Having Muncipal No. 2-1- 349/E/A305 (PTIN No. 1030205872) In Third Floor of Block A of "ENVIRON TOWERS" with super builtup area of 930 Sq.Ft., allotted one Car Parking area admeasuring 100 Sft. In Stilt Floor, together with proportionate undivided share of land to the extent of 40 Sq.Yds., or 33.44 Sq. Mtrs., Out of land admeasuring 2 Ac. 18.34 Gls, in 'Survey No. 30/UU, situated at Block-1, Mamatha Nagar Colony, Nagole Village, under GHMC Hayathnagar Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District, Telangana state., under SRO Uppal and bounded follows: LAND BOUNDARIES: North: Open Space/Park; South: 40' wide road; East: Land of Krishna Reddy; West: Land of Environ Estates: BOUNDARIES FOR THE FLAT NO. A 305, IN THIRD FLOOR: North: Open to Sky; South: Open to Sky; East: 10' Corridor; West: Open to Sky:

(BY ORDER OF THE COURT)
Sd/- B. Sandeep Yadav, Advocate
H. No.5-3-655/3, Vijayapuri Colony, Phase-II, Vanasthalipuram, Hyderabad-500070 Cell No. 8801075088

# నాచారం డివిజన్‌లో... ఫాగింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కార్పొరేటర్



కాప్రా, మేజర్ న్యూస్: నాచారం డివిజన్లో ప్రతిరోజు దోమల నివారణ కోసం ఫాగింగ్ చేపడుతున్నామని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జేన్ శేఖర్ తెలిపారు.ఆదివారం ఫాగింగ్ పనులను ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో ఉన్న గుర్రపు డెక్క పూర్తిగా తొలగించడంతో హెచ్ఎంటి చుట్టుపక్కల ప్రాంతాలలో దోమల సమస్య కొద్దిగా తగ్గిందన్నారు.అదే విధంగా పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరగడంతో బాబా నగర్, ఎర్రగుంట, రామ్ రెడ్డి నగర్, నాచారం విలేజ్, అంబేద్కర్ నగర్ చుట్టుపక్కల ప్రాంతాల విపరీతమైన దోమల సమస్యతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. చెరువు చుట్టూ విధిగా ఫాగింగ్ చేయాలని కార్పొరేటర్, ఎంతమాలజీ సూపర్వైజర్ పరమేష్ కు సూచించారు.

Rainbow Children's Hospital
It takes a lot to treat the little.

**Rainbow Children's Medicare Limited**
**CIN: L85110TG1998PLC029914**
**Registered Office : 8-2-120/103/1, Survey No. 403, Road No.2, Banjara Hills, Hyderabad, Telangana-500034**
**Tel: +91 40 4969 2244, e-mail : companysecretary@rainbowhospitals.in**

**STATEMENT OF AUDITED STANDALONE AND CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31st MARCH 2025**

Based on the recommendations of the Audit Committee, the Board of Directors of Rainbow Children's Medicare Limited ("the Company") at their meeting held on 24th May 2025 have approved the audited standalone and consolidated financial results for the quarter and year ended 31st March 2025.

The aforementioned financial results are available on the stock exchange websites, www.nseindia.com and www.bseindia.com and on the Company's website www.rainbowhospitals.in and can be accessed by the QR code provided below.

for and on behalf of the Board of Directors of
**Rainbow Children's Medicare Limited**
**Sd/-**
**Dr. Ramesh Kancharla**
**Chairman and Managing Director**
**DIN:** 00212270

**Date:** 24 May 2025
**Place:** Hyderabad

# 27న ఆటో ఆకలి కేకల మహాసభ

## ఇందిరా పార్కులో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం
## తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ మరియు డ్రైవర్స్ అసోసియేషన్ నేతల వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 27న ఇందిరా పార్క్, ధర్నా చౌక్ లో ఆటో డ్రైవర్లు, ఓనర్లు సంయుక్తంగా ఆటో ఆకలి కేకల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ మరియు డ్రైవర్స్ అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఆదివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ లు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక ఆటో కార్పోరేషన్ ,ఏడాదికి రు .12 వేల ఆర్థిక సాయం ,ఆటో సామాజిక భద్రత, ఆటో నగర్ ల ఏర్పాటు వంటి హామీలను అమలు చేయాలని కోరారు. వీటి సాధనకై ఆటో డ్రైవర్లు గత 31 రోజులుగా 4150 కిలోమీటర్లు ఆటో రథయాత్రను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముగింపు యాత్రను ఈ నెల 27న ఆటో ఆకలి కేకల మహాసభతో ముగించనున్నట్లు పేర్కొన్నారు. కనుక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లు ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ టి యు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ హబీబ్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేశ్వర్లు, టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షుడు లింగం, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ పుష్పాల, ఎంఏ సలీం, రామ్ రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఘనంగా టోస్ట్మాస్టర్స్ డిస్ట్రిక్ట్ 126 వార్షిక సదస్సు

హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ లో టోస్ట్మాస్టర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 126 వార్షిక సదస్సు జూబిలెన్స్ రెండు రోజుల పాటు ఈ ఎస్ సి ఐ కాలేజి లో జరగనుంది. ఈ సదస్సు భాషా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాల అభివృఎద్ధికి కేంద్రంగా నిలవనుంది. ఈ కార్యక్రమానికి రీజియన్ 8 ఇంటర్నేషనల్ డైరెక్టర్ టోస్ట్మాస్టర్ సుజిత్ సుకుమారన్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. 2017 ప్రపంచ ప్రసంగ పోటీ విజేత మను వాసుదేవన్ స్పీచ్ ఈ కార్యక్రమానికి హైలైట్ గా నిలిచింది. ప్రెస్ మీట్ లో భాగంగా సాయినాథ్ గుప్తా క్లబ్ గ్రోత్ డైరెక్టర్ టోస్ట్మాస్టర్స్ ఇంటర్నేషనల్ మాట్లాడుతూ, ప్రస్తుతం హైదరాబాద్ కు ఎంతో మంది గ్రామీణ యువత చదుకోవడానికి, జాబ్ కోసం వస్తూ ఉంటారు అలాంటి వారికి పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, లీడర్షిప్ స్కిల్స్ నేర్పించడం లో టోస్ట్మాస్టర్స్ క్లబ్స్ ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. మీకు సమీపం లో ఉన్న టోస్ట్మాస్టర్ క్లబ్ లో ఫ్రీగా ప్రవేశం పొంది ఇలాంటి స్కిల్స్ మీ సొంతం చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమం లో భాగంగా స్పీచ్ పోటీలు నిర్వస్తున్నారు, ఇందులో ఇంటర్నేషనల్ స్పీచ్, హ్యూమరస్ స్పీచ్, తాత్కాలిక స్పీచ్ లాంటి ప్రసంగ విశ్లేషణ విభాగాల్లో పోటీలు జరగుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్, నాగపూర్ ప్రాంతాలను కవర్ చేస్తూ, డిస్ట్రిక్ట్ 126 విద్యా,కార్పొరేట్ కమ్యూనిటీ క్లబ్ల ద్వారా వేలాదిమంది సభ్యులకు ప్రసంగ నైపుణ్యాల అభివృఎద్ధికి మార్గదర్శిగా



వ్యవహరిస్తోంది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 126 నుండి మయూరి అస్సుదాని, సాయి నాథ్ గుప్తా తో పాటు దేశ వ్యాప్తంగా ఎంతో మంది ఔత్సాహికులు హాజరయ్యారు. టోస్ట్మాస్టర్స్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా 143 దేశాల్లో 17,000కి పైగా క్లబ్లతో విస్తరించి ఉంది. 18 సంవత్సరాల పైబడి ఉన్న ఎవరైనా సభ్యత్వం పొందవచ్చు.

# ప్రజల మనసులను గెలిచిన ప్రధాని మోడీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మన్ కి బాత్ కార్యక్రమం ద్వారా 122 సార్లు దేశ ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రజల మనసులను గెలిచిన మహా మనిషిగా ప్రధాని మోడీని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి అభివర్ణించారు. ఈ మేరకు ఆదివారం హిమాయత్ నగర్ డివిజన్లో ని మధులిక అపార్ట్మెంట్లో ముఖ్య నాయకులు, బూతు స్థాయి అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి ప్రధాని మోడీ ప్రసంగాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ కాగజ్ నగర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతల మాట్లాడుతూ.. ప్రపంచానికి గురువుగా మారిన ప్రధాని మోడీ నిర్ణయాలు చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అన్ని రంగాల్లో దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే మూడో స్థానానికి చేర్చేందుకు అవిశ్రాంతంగా జరువుతున్న కృాఎషి జగద్విదితమని కొనియాడారు. వికసిత్ భారత్ -2047 లక్ష్యంతో గ్రామాలు ,నగరాలు, మహిళల వికాసమే ధ్యేయంగా ముందుకు పోతున్న మహనీయుడు ప్రధాని మోడీ అని స్పష్టం చేశారు. అనం తరం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ.. అప్రతిహతంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ ప్రసంగాలు అమోఘమని అన్నారు. ఆపరేషన్ సింధూరం పాక్ ను కోలుకోలేని దెబ్బకి తీశామని తెలిపారు. మోడీ అడుగుజాడల్లో నడిచేందుకు అందరం సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షురాలు గూడెంపు మాధవి, అధికార ప్రతినిధి ఎన్ వి సుభాష్ మాజీ డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్ నరహరి కవిత పద్మజ న వీన్ వాణి ముదిరాజ్ శ్రీనివాసు ముదిరాజ్ నర్సింగ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పుష్కరాల కోసం! : జీవనది

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కాళేశ్వరం పవిత్ర సరస్వతి నది పుష్కరాల్లో ఉమర్ అలీషా రూరల్ డవలఫ్ ట్రస్ట్, జీవనది ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమం ప్లాస్టిక్ నదిలో వేయ్యవద్దని నిత్యవసరాల్లో కూడా ప్లాస్టిక్ వాడవద్దని భక్తులకు, యాత్రికులకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత బ్యాగ్లు ఉచిత పంపిణి చేసిన జీవనది ఫౌండేషన్ టీం కార్యక్రమం లో జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇంటి లక్ష్మి దుర్గ, వాణి, రఘు ప్రియ, అంజలి, శివాని రెడ్డి, శ్రీలత, శ్రీహిత, మల్లికార్జున్, మణేమ్మ పాల్గొన్నారు.



## తిరుమలనగర్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కాలనీ లో ఆదివారం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ కాలనీవాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు, కాలనీలో రోడ్డు సమస్య పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.., రోడ్డు సమస్య పరిష్కరానికి చర్యలు తీసు కుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నర్సింగరావు, బాబురావు, రంగయ్య, మాధవన్, పండరి, రాము, లక్ష్మి, మనోహర్, రత్నం, భాను, హాఫిజ్, నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## సీఎం సహాయ నిధితో నిరుపేదలకు ఆర్థిక భరోసా : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సీఎం సహాయ నిధితో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులను పంపిణి చేశారు. ముప్పిడి సంమాయ్యా కు రూ. 60,000, బొట్టు లతకు రూ. 60,000, గౌరబోయిన రాజమ్మ కు రూ. 28,500లకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృాఎఢ సంకల్పమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృాఎద్ధి చెందుతున్నాయని అన్నారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి




శ్రీబాలాజీ ఫౌండేషన్ ఆర్ట్ ,గ్లోబల్‌సర్వీస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మహానటుడు జయంతి వేడుకలు త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు. ముదిపట్ల విశ్వనాథ్ శాస్త్రవేత్త,సమాజసేవకురాలు పీవీపీ అంజనీకుమారి అతిథులుగా హాజరయ్యారు. గాయకుడు హనుమంతరావుకు ఎన్టీఆర్ పురస్కారం ప్రదానం చేసారు. వెంకటలక్ష్మి, వెంకట్రావు, జగదీశ్,సుబ్రహ్మణ్యం,లక్ష్మీగోపాల్-గాయనీ గాయకులు పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# మతోన్మాద బిజెపి వైఖరి సరిగ్గా లేదు

## ఎస్. వీరయ్య సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు




కాప్రా, మేజర్ న్యూస్: అమెరికా చెబితే పాకిస్థాన్ పై భారత్ యుద్ధాన్ని ఆపి, భారతదేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారని, మతోన్మాద బిజెపి పార్టీ వ్యవహరిస్తున్న వైఖరి సరైనది కాదని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య అన్నారు. ఆదివారం ఈసీఐఎల్ కార్యాలయంలో సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా విస్తృఎత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హజరైన ఎస్.వీరయ్య మాట్లాడుతూ..భారతదేశంలో బిజెపి మతోన్మాద పార్టీ వ్యవహరిస్తున్న వైఖరి సరైనది కాదని, భారత్.. పాకిస్తాన్ మధ్యలో జరిగిన యుద్ధంలో పాకిస్తాన్ దుండగులు మన దేశ ప్రజలపై కాల్పులు జరిపి చంపేశారు, మోడీ ప్రభుత్వం మాత్రం పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించినట్టే ప్రకటించి పాకిస్తాన్ పై యుద్ధం చేయకుండా.. అమెరికాతో చేతులు కలిపి.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యుద్ధం ఆపివేయాలని ప్రకటన చేసేసరికి యుద్ధం ఆపేశారని, అంటే మన భారతదేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టినట్టే ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అమెరికా బడా పెట్టుబడిదారీ దేశం భారత్,పాకిస్తాన్ రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతుంటే నేనెలా బిజినెస్ చేసుకోవాలి అని ఆలోచించేదే అమెరికా అని విమర్శించారు. యుద్ధంలో ఎందరో ప్రజలు,ఆర్మీ అధికారులు మరణించారని, యుద్ధం ప్రారంభించేటప్పుడు అఖిలపక్షంతో సమావేశం ఏర్పాటు చేసి, యుద్ధం ముగింపు విషయం అఖిలపక్షానికి తెలవకుండానే ట్రంపు మాటలు విని యుద్ధ ముగించడం సిగ్గుచేటు అన్నారు. భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం కంటే భారతదేశంలో మత ఘర్షణలోని ఎక్కువమంది ప్రజలు చనిపోయారని తెలిపారు. అమెరికా, చైనాపై యుద్ధం ప్రకటిస్తే సోషలిస్టు దేశాలన్నీ ఒకటై అమెరికాపై యుద్ధం చేస్తారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ప్రజా, రైతు, కార్మిక కర్షక, మహిళల వ్యతిరేక ప్రభుత్వం అన్నారు, దేశంలో కులాల మధ్య ఘర్షణలు, మతాల మధ్య ఘర్షణలు భారతదేశంలో జరుగుతున్న ఈ అన్నిటికి కారణం బిజెపి మతోన్మాదమే అన్నారు. గతంలో భారత్ పాకిస్తాన్ మధ్యన యుద్ధాలు జరిగితే ఆ రెండు దేశాలే చర్చించుకుని యుద్ధం ముగించాయని, మూడో దేశం జోక్యం లేకుండానే మన స్వంత్రతను మనమే కాపాడుకున్నాము కానీ, ఈ సారి వచ్చిన యుద్ధాన్ని ఇప్పుడు భారతదేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటీవల జరిగిన సిపిఐ(ఎం) అఖిల భారత మహాసభల్లో పార్టీ బలం, బలహీనత గురించి చర్చించుకోవడం జరిగిందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేయాలని ఆయన పిలువునిచ్చారు. బిజెపి ప్రభుత్వం కుల మతాల మధ్యల ఘర్షణలు పెట్టి ప్రజలను విడగొడుతుంద న్నారు. సిపిఎం పార్టీ పేద,బడుగు, బలహీన, ప్రజల,కార్మికులు,కర్షకులు రైతుల సమస్యలపై పోరాటాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, కోమటి రవి, అశోక్,జి, శ్రీనివాసులు, ఐ,రాజశేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం,శ్రీనివాస్, వెంకట్రామయ్య, రాథోడ్ సంతోష్, ఎం శంకర్, ఎం.నరేష్, వెంకన్న, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు...

# మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్ : ఎమ్మెల్యే వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మత్స్యరంగం అభివృఎద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేసి, మత్స్యకార వృఎత్తిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది కుటుంబాల్లో మాజీ సీఎం కేసీఆర్ వెలుగులు నింపారని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ వెన్నెల గడ్డలోని ఎఫ్.సి.ఎస్ కన్వెన్షన్ నందు నిర్వహించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, జీడిమెట్ల శాఖ 5వ సర్వసభ్య సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చెరువులకు జీవం పోస్తూ మత్స్యకార వృఎత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ఆర్థికాభివృఎద్ధిని అందించి, మత్స్య పారిశ్రామిక అభివృఎద్ధికి కృఎషిచేసిన గొప్ప నాయకుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అని అన్నారు. జీడిమెట్ల డివిజన్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృఎద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఫిషరీస్ కో- అపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ సుకీర్తి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జీడిమెట్ల శాఖ అధ్యక్షులు చిలుకూరి కృఎష్ణ, ఉపాధ్యక్షురాలు చిలుకూరి యాదమ్మ, ప్రధాన కార్యదర్శి మద్దూరి వీరేష్, డైరెక్టర్లు తాళ్ల వెంకటేష్, మన్నె శంకర్, అరికల లక్ష్మణ్, మద్దూరి సత్తెమ్మ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ బాపునగర్, గోపినగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పలు సమస్యలపై స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ దృఎష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ రాగం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డంగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి క్రమబద్ధంగా అమర్చడానికి సంబంధిత ఏఈ వెంకట్ రామ్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృఎష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ రాగం చెప్పారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్, మహేష్ చారి, వీరేందర్, జనార్దన్, చంద్రయ్య, శంకరయ్య, సైదులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డా. వీరభోగ వసంత రాయలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు బెల్లాపు దుర్గారావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ ఆధ్వర్యంలో బిసి ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో బిసి హక్కుల సాధనలో క్రియాశీలకంగా ఉన్న ప్రముఖ వైద్యులు, సామాజిక కార్యకర్త ఎల్బీనగర్ వాస్తవ్యులు డాక్టర్ వీరబోగ వసంత రాయలు ను తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తు అధికారికంగా నియామక ఉత్తర్వులు జారీ చేస్తు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి భాస్కరుడు, రాష్ట్ర కోశాధికారి పసులులేటి కరుణాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాణా నగేష్సింగ్, సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్చార్జ్ గోగుల స్వామి, ఎల్బీనగర్ నియోజకవర్గం సభ్యులు దీకొండ గోపాల్ మహేంద్ర, తదితర ప్రముఖులు పాల్గొని నూతనంగా నియమితులైన వీరబోగ వసంత రాయలుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బిసి సమాజాన్ని అన్ని రంగాలలో ఎదుగుదలకు దోహదపడేలా బిసి ఫెడరేషన్ కులాల సమితి కార్యాచరణ సాగుతుందన్నారు. నూతన నాయకత్వంలో బిసి ఫెడరేషన్ కులాల సమితి మరింత బలపడుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన ఉపాధ్యక్షులు డాక్టర్ వీరబోగ వసంత రాయలు మాట్లాడుతూ బడుగుల అభ్యున్నతి కోసం నేను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తనను బిసి ఫెడరేషన్ కులాల సమితి ఉపాధ్యక్షులుగా నియమించినందుకు మరింత ఉత్సాహంతో బడుగుల దర5అభ్యున్నతి కోసం ముందుకు సాగుతుందన్నారు.

# కేశవ్ నగర్‌లో మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కేశవ్ నగర్ లో ఆదివారం మాజీ కార్పొరేటర్ ఎన్. జగధీష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను కలిసి వారు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు వినతి మేరకు ,గత పదిహేను రోజుల కిందట పవర్ బోర్ పాడై పోవడంతో వాటర్ వర్క్స్ డిపార్టుమెంటు అధికారులతో మాట్లాడి రిపేర్ చేయించారు. అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిలో మహిళా సంఘాల ప్రతి నెల నిర్వహించుకునే సమైక్య మీటింగ్ కొరకు ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని స్థానిక మహిళలు కోరారు. ఈ సందర్భంగా కొన్ని చిన్న చిన్న సమస్యలను తెలియజేశారు. కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్,స్ట్రీట్ లైట్స్,డ్రైనేజీ లాంటి సమస్యలు వివరించా రు. దీనికి స్పందించిన జగధీష్ గౌడ్ మాట్లాడుతూ...స్థానికులు తనకు చెప్పిన సమస్య లను మల్కాజిగిరి మర్రి రాజశేఖర్ రెడ్డి దృఎష్టికి తీసుకుని వెళ్ళి వారి సహకారంతో పరిష్కారం చేస్తానని హమీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,




జనా ర్ధన్,బాలకృఎష్ణ,ప్రదీప్ గౌడ్,అమర్, యశోద, లత,విజయలక్ష్మి, జయమ్మ పద్మమ్మ, ఈశ్వ రమ్మ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా సాగిన బాల సాహిత్య సమ్మేళనం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమాజానికి ఉత్తమ పౌరులను అందించేందుకు బాలసాహిత్యం దోహద పడుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. శాంతా వసంత ట్రస్ట్ సౌజన్యంతో అబిడ్స్, తెలంగాణ సరస్వతి పరిషత్ ఆదివారం బాల సాహిత్య సమ్మేళనం నిర్వహించింది. సాహిత్యం పట్ల అభిరుచి కలిగించి వారి రచనలను వెలుగులోకి తెస్తున్న ఉపాధ్యాయులతో ఈ సమ్మేళనం సందడిగా సాగింది. పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన రోజంతా సాగిన సమ్మేళనంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 150 మంది ప్రతినిధులు, 65 మంది వక్తలు పాల్గొన్నారు . కాలానుగుణంగా బాలసాహిత్యంలో రావాల్సిన మార్పులపై తీవ్ర చర్చ జరిగింది. శాంతా వసంత ట్రస్ట్ చైర్మన్, పద్మభూషణ్ డాక్టర్ కే ఐ వర్రపసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని బాలసాహిత్య రంగంలో సేవలందిస్తున్న రెండు రాష్ట్రాల బాల సాహితీవేత్తలు, ఉపాధ్యాయులను సత్కరించారు. రు. 2500 నగదు, శాలువా, జ్ఞాపకతో గౌరవించారు .పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య స్వాగతో ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్తలు గరిపెల్ల అశోక్ డాక్టర్ పత్తిపాక మోహన్, డాక్టర్ వి ఆర్ శర్మ, చొక్కావు వెంకటరమణ, డాక్టర్ దాసరి వెంకటరమణ, డాక్టర్ అమరవాది నీరజ, చంద్రశేఖర అజాద్ ,డీకే చదువుల బాబు తదితరులు పాల్గొన్నారు

# మన్ కీ బాత్...



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ప్రోగ్రాం బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, పూర్వ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి నివాసం లో జరిగింది. మన్ కీ బాత్ లో ప్రధాని తెలంగాణ లోని సంగా రెడ్డి జిల్లా లో గల మహిళా రైతులు డ్రోన్ సహాయంతో వ్యవసాయం చేస్తున్నట్టుగా తెలిపిన విషయం పట్ల గీతామూర్తి హర్షం వ్యక్తం చేశారు. : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తొమ్మిదవ వార్షికోత్సవం

విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తొమ్మిదవ వార్షికోత్సవం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాదుల వుప్పగిరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆకారవు శ్రీనివాస విశ్వకర్మ ; ప్రధాన కార్యదర్శి సోలేటి ప్రభాకరా చారి కార్యక్రమాన్ని సమన్వయము చేశారు.ఈ సందర్భముగా విశ్వనాదుల వుప్పగిరి రాసిన గండదీపం – కవిత్వ వుస్తకావిష్కరణ నిర్వహించారు.విశ్వకర్మ యుంగ్ లీడర్ అవార్డ్స ప్రధానం చేశారు.గండదీపం వుస్తకాన్ని ప్రముఖ కవి డా. అంబటి సురేంద్రరాజు ఆవిష్కరించారు.ప్రముఖ జర్నలిస్ట్ రమేష్ హజారే వుప్పగిరి కవిత్వాన్ని విశ్లేషించారు కే.కిరణ్ కుమార్ ఆచారి– ఏసీపీ క్రైమ్ బ్రాంచ్ ;కొండపి గణేష్ బాబు – డా. కే ఎన్ ఆర్ ఫౌండేషన్..అతిధులుగా పాల్గొన్నారుసామాజిక పద చిత్రాలతో వుప్పగిరి గండ దీపాన్ని వెలిగించాడని రమేష్ హజారే పేర్కొన్నారు.ఈ కవిత్వం సబ్బండ కులాల గుండె దీపమని అన్నారు.తెలంగాణ ప్రతిపల్లె కూడా కుల బంధాలు రక్త సంబంధాలు కంటే మానవ జీవన ఉత్పత్తి సంబంధాలే ఎక్కువ అని రమేష్ హజారే పేర్కొన్నారు.ఇదిపల్లె చుట్టూ ప్రజల చుట్టూ అల్లుకున్న కవిత్వమని అన్నారు.ఒక ఉత్పత్తి జీవన విధానం సంస్కృతి కవిత్వంగా వెలువడిందాని అన్నారు.వేల సంవత్సరాలుగా వార సత్వంగా వస్తున్న జీవన్ తాత్వికత ఈ కచిత్వం లో ఉండన్నారుమన తెలంగాణ మలి ఉద్యమ పోరాటంలో సకలజనులు చైతన్యమై పోరు సల్పారని ఇప్పుడు సాధించుకున్న హక్కులను కాపాడు కునేందుకు ఉద్యమించాలని రమేష్ హజారే



సందేశమిచ్చారు. సమాజానికి నాగరికత నేర్పింది విశ్వకర్మలేనని డా. అంబటి సురేంద్రరాజు అన్నారు.జీవిత అనుభవాలను కవి కవిత్వంగా రాసారని పేర్కొన్నారు.తెలువు సాహిత్యంలో ఆధునికంగా వింపిస్తున్న గొప్ప కవుల జాబితాలో వుప్పగిరి కూడా వారి సరసన నిలబడే గొప్ప కవిత్వాన్ని రాస్తున్నాడని ప్రశంసించారు.అబ్బురపరిచే మనం ఊహించలేని తాజా కొత్త కవిత్వాన్ని వుప్పగిరి రాస్తున్నాడని సురేంద్రరాజు తెలిపాడు. తెలంగాణ ఆస్తిత్వాన్ని సాంస్కృ ఎతిక సంపదను సామాజిక తాత్వికతను కవి పలికించాడని అన్నారు.సంక్లిష్ట ప్రస్తుత సందర్భంలో ఈ కవిత్వం కీలక మలుపని ఓ మైలు రాయి అని అన్నారు.వృఎత్తికులాల ఐక్యతకు ఈ కవిత్వం ప్రతీకగా నిలుస్తోందని అన్నారు.లైబ్రరీ లో ఈ వుస్తకం ఉండాలని ప్రతి ఒక్కరి చేతిలో ఈ వుస్తకం ఉండాలని ఈ కవిత్వం పై విస్తృఎ తంగా చర్చ జరగాలని అన్నారు

# గౌరవ డాక్టరేట్



కవి దొంతరబోయిన దైవాదీనం ముదిరాజ్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం జరిగింది.డా.దోమన చిన్నారావు వెల్ఫేర్ అసోసియేషన్ ఈ అవార్డును ప్రదానం చేసారు.ఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్కే రహమాన్(జీయస్టీ),ఆలపాటి,మోటూరి నారాయణ పాల్గొన్నారు.తనకు ఈ పురస్కారం రావడం పట్ల దొంతరబోయిన హర్షం వ్యక్తం చేసారు. తాను పలు కవితలను రాసానని, కొన్ని పుస్తకంగా తీసుకువచ్చానని, మరికొన్నిత్వరలో ముద్రణకు నోచుకుంటాయని దైవాదీనం తెలిపారు.**: ముషీరాబాద్,మేజర్న్యూస్**


# మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా బిందయా జైస్వాల్ నియామకం





హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఖైరతాబాద్ డిస్టిక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉషాశ్రీ శ్రీకాంత్ గౌడ్ పలువురు మహిళా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి గా బిందియా జైస్వాల్ , కార్యనిర్వాహక కార్యదర్శి గా పూర్ణిమ, మరియు వైస్ ప్రెసిడెంట్ గా సుజాత ను నియమిస్తూ వారికి నియామక పత్రాలను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత మరియు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బాల సాహిత్యం ఇంగ్లీషులోకి అనువాదం కావాలి : మంతెన



ముషీరాబాద్,మేజర్న్యూస్ : బాలసాహిత్యం మన తెలుగులో విరివిగా వస్తుందని కవి మంతెన దామోదరాచారి(ఆంగ్ల సాహిత్యం కవి) పేర్కొన్నారు. కానీ జాతీయంగా, అంతర్జాతీయంగా ఈ రచనలు పాఠకులకు అందాల ంటే ఇంగ్లీషులోకి అనువాదం కావాలని సూచించారు. ఔత్సాహిక యువ రచయితలు తమ రచనలను ఇంగ్లీషులోకి అనువాదం కావాలంటే తనను సంప్రదించాలని సూచించారు.నేషినల్ బుక్ ట్రస్టు ఆఫ్ ఇండియా తెలుగు సంపదకులు పత్తిపాక మోహన్ను కలసి మంతెన ఈ సూచన చేసారు. –ముషీరాబాద్,మేజర్న్యూస్

# ప్రభుత్వ సర్వే నెంబర్ 336లో రూములు నిర్మాణం

**● అధికారులు కబ్జా అని కూల్చారు..● అక్రమార్కులు దర్జాగా మళ్లీ కట్టారు..● ప్రభుత్వ భూమిని రక్షించాలని స్థానికులు ఫిర్యాదు ● పట్టించుకోని అధికారులు**

కూకట్పల్లి, మేజర్న్యూస్ : అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూములు హారతి కర్పూరంలా కరిగి పోతున్నాయి. ప్రభుత్వ భూమైనా, ప్రజాప్రయోజన స్థలమైనా కబ్జాదారులు వదలడం లేదు. కూకట్ పల్లి మండల పరిధిలోని సర్వే నెంబర్ 336లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారులు యథేచ్ఛగా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణపై ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఎన్నిసార్లు అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. గతకొన్ని రోజుల క్రితమే సర్వే నెంబర్ 336లలో ఉన్న ప్రభుత్వ భూమిని రక్షించాలని స్థానికులు అధికారుల దృఎష్టికి తీసుకెళ్లారు. హైడ్రా, రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులతో దృఎష్టికి సైతం ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. కానీ అధికారుల్లో చలనం లేకపోగా, కబ్జాదారులు మరింత చెలరేగి పోతున్నారు. తాజాగా సర్వే నెంబర్ 336లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపడుతున్న




నిర్మాణం విషయాన్ని రెవెన్యూ అధికారులకి దృఎష్టికి వెళ్లారు. కానీ ఆదివారం రెవెన్యూ అధికారులు వచ్చి ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న రూమును కూల్చి వేసి వెళ్లారు. కూల్చిన చోటే రాతక్రి రాత్ర రూము నిర్మించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృఎష్టి సారించి ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న రూమును నేలమట్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నాచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాప్రా: (మేజర్ న్యూస్) నాచారం డివిజన్ అభివృఎద్ధికి శాయ శక్తుల కృఎషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండ లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం రాఘవేంద్ర నగర్ మసీదు రోడ్డు, చర్చ్ రోడ్డు మార్గాల్లో సుమారు రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాచారంలో ఇప్పటికే భూగర్భ డ్రయినేజీ సమస్యను పరిష్కరించామని, ఇప్పుడు రోడ్డుపనులను ప్రారంభించామన్నాన్నట్లు తెలిపారు.త్వరలోనే వీధి దీపాల మార్పు, పారిశుధ్య సదుపాయాల మెరుగుదలపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత ప్రజలు గతకొంత కాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు పనులకు శంకుస్థాపన జరగడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో డీఈ బాలకృఎష్ణ, ఏఈ కీర్తి, వినీత్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మల్లేష్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, ప్రీతిరెడ్డి, యాదగిరి, రాజబాబు, రామ్ చందర్, గణేష్, సుగుణాకర్ రావు, అజ్మీరి శ్రీనివాస్, సంపత్ యాదవ్, జయరాజ్ ఒబేడ్ ఫెయిజ్, చంద్రశేఖర్, హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి కొండంత అండ

- టిపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్
- దేవర యాంజాల్‌కు చెందిన లబ్ధిదారునికి రూ.43,000 సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ని అందజేస్తున్న వజ్రేష్ యాదవ్..

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (మే,25):** మేడ్చల్ నియోజకవర్గంలోని తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌కు చెందిన తలగామ రాజ్ కుమార్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.43,000 చెక్కును ఆదివారం టిపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ లబ్ధిదారునికి అందజేశారు.

ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, "సీఎం సహాయనిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోంది. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చర్యలు చేపట్టబడుతున్నాయి. మెరుగైన వైద్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్విసీలు అందజేస్తోంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యుడు, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మీ నారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, నాయకులు తలగామ దర్శన్, యన్‌యస్‌యుఐ నాయకులు పేండం మణితేజ పాల్గొన్నారు. లబ్ధిదారుడు తలగామ రాజ్ కుమార్, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టిపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, జైపాల్ రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# జిలుగ, జనుము విత్తనాల పంపిణీ ప్రారంభం

- కీసర పిఏసీఎస్ సొసైటీ ద్వారా 50 శాతం సబ్సిడీపై లభ్యం
- మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత

**కీసర,మేజర్ న్యూస్ (మే 25):** కీసర మండల రైతులకు ఊరట కలిగించే విషయం. మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఖరీఫ్ పంటల సాగుకు ఉపయోగించే జిలుగ-35 కింటాళ్లు మరియు జనుము-40 కింటాళ్లు విత్తనాలు అందుబాటులోకి వచ్చాయని మండల వ్యవసాయ అధికారిణి వి. మాధవి లత తెలిపారు. ఈ విత్తనాలు రైతులకు 50 శాతం సబ్సిడీతో సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**విత్తనాల ధరలు ఈ విధంగా ఉన్నాయి:**

**జిలుగ - ఒక్క బ్యాగ్ (30 కేజీలు): రూ.2137.50**

**జనుము - ఒక్క బ్యాగ్ (40 కేజీలు): రూ.2510.00**




ఏవో మాధవి లత

రైతులు తమ పొలాల విస్తీర్ణాన్ని బట్టి హెక్టారు కు ఒక్క బ్యాగ్ (2 ఎకరాల 20 గుంటలకు) చొప్పున విత్తనాలు వినియోగించవలసి ఉంటుందని చెప్పారు. విత్తనాల నిల్వ పరిపూర్ణంగా ఉందని, అవసరమైన వారు ముందుగానే సంప్రదించి పొందవచ్చని పేర్కొన్నారు. "రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఖరీఫ్ పంటలలో అధిక దిగుబడులు సాధించాలి" అని మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత సూచించారు.

# మనోహర్‌రెడ్డి సహకారంతో ... దారుణివాగుతండాల్లో తాగునీటి సమస్య పరిష్కారం

- తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్( మే 25):** పెద్దేముల్ మండల దారుణివాగుతండాల్లో గత కొంత కాలం నుండి గిరిజనులు తాగునీటి కోసం అల్లాడుతున్న విషయాన్ని తాండూరు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి పిర్యాదు చేయడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి బోరు మంజురు చేయడం జరిగిందని తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక న ర్సిములు తెలియచేశారు. దీంతో అదివారం దారుణివాగుతండాల్లో ఎమ్మెల్యే సహకారంతో బోరు వేయించడం జరిగిందని గ్రామస్థులు తెలియచేశారు. మూడు ఇంచుల నీరు వచ్చిందని, ఇక నీటి సమస్య కొరత తీరుతుందని గ్రామ మాజీ సర్పంచ్ మాణ్యానాయక్ తెలియచేశారు. గతంలో తాగునీటి విషయాన్ని పలు మార్లు పాలకులకు పిర్యాదు చేసిన లాభం లేదని, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అడిగిన వెంటనే మంజురు చేయడం జరిగిందన్నారు. దీంతో ఎమ్మెల్యేకు తండా వాసులు కృతజ్ఞతలు తెలియచేశారు. నీటి కొరత ఉన్న విషయాన్ని చెప్పడం, ఎమ్మెల్యే స్పందించి బోరు వేయడంతో ఎమ్మెల్యేకు ఎప్పుడు రుణపడి ఉంటామని తండా వాసులుల తెలియచేశారు. వారితో పాటు మాజీ సర్పంచ్ మాణ్యానాయక్, మండల యూత్ ప్రసిడెంట్ మహేష్, జైరాంతండా గ్రామ కమిటి అధ్యక్షుడు పరుషరాం నాయక్, గ్రామస్థులు సురేష్, ధారాసింగ్, మేహన్‌సింగ్, పూర్యానాయక్, రవిందర్, మోహన్ నరేష్, శివరాజ్,గోపాల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న దాదాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్యను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (మే 25)** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న దాదాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య ఆరోగ్య పరిస్థితి బాగు లేకపోవడంతో విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గురుచరణ్ గౌడ్,దోమ మాజీ పిఎసి ఎస్ చైర్మన్ డి.ప్రభాకర్ రెడ్డి, దోమ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, దాదాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రమేష్, ముదిరాజ్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత..



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 25)** నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని ముజాహిద్ పూర్ మాజీ సర్పంచ్ లక్ష్మి ఆనంద్ అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన కిన్నెరి రాములమ్మ మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏ పదవిలో ఉన్న లేకున్నా పేద ప్రజలకు అండగా ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెంటయ్య, తదితరులు ఉన్నారు.

# మాన్ కీ బాత్ కార్యక్రమానికి వీక్షించిన బిజెపి నాయకులు



మాన్ కీ బాత్ కార్యక్రమానికి వీక్షించిన బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 25)** కుల్కచర్ల మండల పరిధిలోని అంతారంలో 117 బూత్ అధ్యక్షుడు మొగులయ్య నివాసంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి నెల చివరి ఆదివారం రోజున నిర్వహించే మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి పెరమాల వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు, బిజెపి నాయకులు వెంకటేష్, హన్మంతు, గోపాల్, జోగు హన్మయ్య, మహిపాల్ రెడ్డి, అశోక్, అంజిలయ్య, శ్రీకాంత్, మల్లేష్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి




**దోమ, మేజర్ న్యూస్ (మే 25)** దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామమాజీ ఎంపిటిసి రాములు మాతృమూర్తి లక్ష్మమ్మ (70) అనారోగ్యంతో మరణించడం జరిగింది. మరణించిన విషయం తెలుసుకొన్న దోమ మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, పిఏసీఎస్ చేర్మెన్ దాతన్నగారి ప్రభాకర్ రెడ్డి,దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ పార్థివా దేహానికి నీవాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి ఓదార్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి, పవన్ యాదవ్, డప్పు రమేష్,శ్రీనివాస్, షేర్ ఖాన్,అనంతయ్య,మోహిన్ పాషా, బాలరాజ్, నరేందర్, నరేష్,శ్రీనివాస్,మల్లేషం,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# పేదల మనసు గుర్తెరిగిన మహానేత సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే



కొంపల్లి మేజర్ న్యూస్ : పేదల మనసు గుర్తెరిగిన మహానేత సీఎం కేసీఆర్ అని, నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన నాయకుడు అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 125 కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద 2 బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాణా సంచా కాలుస్తూ, గజమాలతో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మనసున్న మహానేత, పేదల పక్షపాతి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని అన్నారు. దాదాపు 50 - 60 లక్షల విలువ గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు బేధాభిప్రాయాలు వీడి ఒక్కతాటిపై ఉండి సమస్యలు లేని సముదాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను ఆదర్శవంతమైన సముదాయంగా నిలుపాలన్నారు. 2 బి.హెచ్.కే ఇళ్ల సముదాయాలలో నెలకొని ఉన్న సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని, రానున్న రోజుల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సమ్మయ్య యాదవ్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, మహేష్, శివ నాయక్, నవీన్, ఆసిఫ్, ప్రసాద్, మహిళా నాయకురాలు మామి, 2 బి.హెచ్.కె డిగ్నిటీ హౌసింగ్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు సాదుల వేణు, సలహాదారులు ఎస్.కె.సాజిద్, ఉపాధ్యక్షులు ఎం.డి. అతిక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె.వలీ, కోశాధికారి బింగి యాదగిరి, ఖాసీం, పి.వి.రావు, మనోహర్, శంకర్ గౌడ్, ఎండి. షాబాద్, హర్ష, కృష్ణ, హిరణ్య కుమార్, ప్రసాద్, నర్సింగ్ రావు, రజాక్, బాబు రెడ్డి, ఎండి. అంజాద్ ఖాన్, వంశీ, సత్యా రావు, ప్రమీల, లక్ష్మి, శ్రీనివాస్, బ్రహ్మ నాయుడు, లోకేష్, కృష్ణ రాజ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# గోవధపై నిషేధం ఉంది

### బహిరంగ పశు వధను అనుమతించేది లేదు

### -బాలానగర్ ఏసీపీ నరేశ్ రెడ్డి



సనత్ నగర్,మేజర్ న్యూస్: గోవధపై నిషేధం ఉందని బాలానగర్ ఏసీపీ నరేశ్ రెడ్డి స్పష్టం చేశారు.బక్రీద్ నేపథ్యంలో సనత్ నగర్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాసులు అధ్యక్షతన స్టేషన్ పరిధిలోని బబ్బుగూడ మార్కెట్ ప్రతినిధులు,వ్యాపారులతో సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన ఏసీపీ మాట్లాడుతూ పశువుల రవాణా కోసం డాక్టర్ సర్టిఫికెట్, కొనుగోలు పత్రం తప్పనిసరి అన్నారు.చట్టప్రకారం గోవధ పై నిషేధం ఉందని, గోవుల క్రయవిక్రయాలు చేయొద్దని సూచించారు.బక్రీద్ కు ఒకరోజు ముందే పశువుల బబ్బుగూడ సంత మూసి వేస్తామని,బహిరంగ పశు వధను అనుమతించేది లేదని,వ్యర్థాలను నల్లటి కవర్లలో వేయాలని స్పష్టం చేశారు.మతపరమైన ఉద్రిక్తతలు రేకెత్తేలా ఎవరు ప్రవర్తించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.శాంతియుత వాతావరణంలో పండుగ జరిగేందుకు సహకరించాలని కోరారు.ఈసమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్,డైరెక్టర్లు, సెక్రటరీ,పశు వైద్యులు,వ్యాపారులు పాల్గొన్నారు.

## వరద నీటి కాలువ నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలి : కార్పొరేటర్ ఉప్పలపాటి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు సమీపంలో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణం పనులను చేపట్టే పరిసర ప్రాంతాలను ఆదివారం జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఇరిగేషన్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... వరద నీరు కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని అధికారులకు కార్పొరేటర్ ఉప్పలపాటి సూచించారు.రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు.పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని,నాణ్యత ప్రమాణాలు పాటించాలని, కార్పొరేటర్ శ్రీకాంత్ అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ సంతోష్ ,ఇరిగేషన్ అధికారులు ఏఈ పావని , కాలనీ వాసులు రాము, చైతన్య, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో టిజేఎఫ్ కీలక భూమిక పోషించింది

### టీజేఎఫ్ రజతోత్సవ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం కీలక పాత్ర పోషించిందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే ఏకైక నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆదివారం టీజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయా సాగర్, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ లతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో అల్లం నారాయణ నేతృత్వంలో ఆవిర్భవించిన జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర ఆకాంక్ష సకారం అయ్యేవరకు అన్ని రాజకీయ శక్తులను , ప్రజా సంఘాలను, వివిధ వర్గాలను , ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. స్వరాష్ట్ర సాధన తర్వాత కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి 50 కోట్ల నిధులను కేటాయించడంతోపాటు సంక్షేమానికిఎంతగానో కృషి చేసిందన్నారు. అదేవిధంగా అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్ గా జర్నలిస్టులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో టీజేఎఫ్ ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు భాస్కర చారి, ఆనంద్ రావు, బొమ్మ గోపి, షబ్బీర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో అక్కా చెల్లెళ్ల వరల్డ్ రికార్డ్

### తమ వరల్డ్ రికార్డ్ ఆపరేషన్ సిందూర్‌కు అంకితం




హిమాయత్ నగర్ మేజర్ న్యూస్: కరాటేలో వరుసగా 6వ సారి వరల్డ్ రికార్డ్ సాధించి అందరిచేత ప్రశంసలు అందుకున్నారు ఇద్దరు అక్కా చెల్లెళ్లు. గాంధీనగర్ ప్రాంతానికి చెందిన జి.అమృతరెడ్డి, జి. ఘణ సంతోషిణి రెడ్డి అక్కా చెల్లెళ్లు ఇద్దరు చిన్నతనం నుంచే కరాటేలో శిక్షణ పొందుతూ ఇప్పటికే అనేక అవార్డులు అందుకుని, రికార్డులు సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని ఆదివారం కాచిగూడ లోని జీవీఆర్ కరాటే అకాడమిలో నిర్వహించిన కార్యక్రమంలో అక్కా చెల్లెళ్లు ఇద్దరు సెల్ఫ్ డిఫెన్స్ లో 9 నిమిషాల 36 సెకండ్లలో 121 టెక్నిక్స్ ప్రదర్శించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు. 11 నిమిషాల్లో చేయాల్సిన టార్గెట్ ను కేవలం 9:36 నిమిషాల్లో రికార్డ్ ను పూర్తిచేసి అద్వితీయ మైన ప్రతిభను ప్రదర్శించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ కో ఆర్డినేటర్ లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి పాల్గొని రికార్డ్స్ సాధించిన అక్కా చెల్లెళ్లు ఇద్దరు అమృతరెడ్డి, ఘణ సంతోషిణి రెడ్డిలకు సర్టిఫి కెట్స్, మోడల్స్ అందజేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు సంపాదించిన అక్కాచెల్లెళ్లు తమ విజయాన్ని ఆపరేషన్ సిందూర్కు అంకితం చేస్తున్నామని తెలిపారు. భారత సైన్యానికి, నరేంద్రమోదీ ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, నల్లకుంట కార్పొరేటర్ వై. అమృత, సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత యాదవ్, మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక, సమాచార హక్కు మాజీ కమీషనర్ ఖలీల్ ఉద్దీన్, డాక్టర్ కృష్ణారెడ్డి, అకాడమి డైరెక్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్ రెడ్డి తదితరులు అక్కా చెల్లెళ్లు ఇద్దరి అభినందించారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072